Regd N. H.45 Estd: 1925
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 216
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: బుధవారం
14—9—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

100431

ఉత్తర ఈజిప్టులో భూకంపం

కైరో, సెప్టెంబర్ 13

నిన్న వైలంది జెల్లాకు కదల్చివేసిన భూకంపంలో ఇరువది మంది మరణించారని, వంద మంది గాయపడినారని-మీరో 21 మంది స్థితి అందోళన కరంగా ఉన్నదని తాజా వివరాలు అందినవి.

ఈ భూకంపంవల్ల ఈజిప్టు ఉత్తర భాగంలోని ఎక్కువ నష్టాలు కలిగినవి. భూకంపకేంద్రాన్ని ప్రజల భయాందోళనవల్ల చాలా ఎక్కువనష్టాలు, బ్రమాదాలు కలిగినవి.

ఒరిస్సాలో ఇటీవల వరదలవల్ల అత్యధిక నష్టం

పరిస్థితుల వివరిస్తూ లోకసభలో నందా ప్రకటన

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 13

ఈసంవత్సరం వరదలవల్ల ఒరిస్సా రాష్ట్రంలో అత్యధికమైన నష్టంకలిగినది. వేలాది ప్రజలు వరదలవల్ల కష్ట నష్టాలపాలయినారని ప్లానింగ్ మరియు ఇరిగేషన్ మంత్రి లోకసభలో ప్రకటించారు.

బి.సి.దాస్ (కమ్యూనిస్టు) ఒరిస్సాలోని వరదలపరిస్థితి ప్రభుత్వ దృష్టికి తెస్తూ చేసిన ప్రశ్నకు నందా సమాధానమిస్తూ ఈవిధంగా తెలిపారు:-

ఒరిస్సా రాష్ట్రంలో పంటలకూ ఆస్తులకు వరదలవల్ల అధికనష్టం కలిగినది. ప్రాణనష్టం కూడా కలిగినదని తెలుస్తున్నది. చాలా పశువులు మునిగిపోయాయి. కటక్ జిల్లాలో వరదలవల్ల భయంకరం. ఇక్కడ కనీసం ఆరులక్షలమందయినా వరదలకు గురిఅయి నష్టపోయినారు. రాష్ట్రప్రభుత్వం వరదలవల్ల కలిగిన క్లిష్టపరిస్థితుల ఎదుర్కొనడానికి తన శక్తులు తీసుకొన్నది. ఆహారధాన్యాన్ని, వస్త్రాలు, ఔషధాలను అవసర ప్రాంతాలకి పంపిస్తున్నది. వరదలవల్ల నష్టపోయినప్రాంతాలను విమానాలద్వారా ఆహారధాన్యాలు వస్త్రాలు పడవేయబడుతున్నవి. సైన్యంనుండి కూడా ప్రజలతో సాయపడుటకై సహాయంకోరబడుతున్నది. బోట్లద్వారా సామాగ్రి చేర్చబడుతున్నది. ఇప్పుడు అందిన సమాచారం ప్రకారం కనీసం 20 వేల ఎకరాల పంటకు నష్టం కలిగినదని ఒరిస్సా ప్రభుత్వం భావిస్తున్నది. కలకత్తాలో లక్షమందికి, మద్రాస్‌లో 14 వేల మందికి నిత్యం కలవు. ఈ బోట్లనుండి ఒరిస్సాకు సరఫరాలు జరుగుతున్నవి. మధ్యప్రదేశ్‌నుండి 55 వందల సందుల కొంగు పేలాలు పంపబడుతున్నాయి. నిలువలో నిత్యవసరాలు, పాలపొడి, కెన్నెలిక్ ఇతర మందులు 20 వేళ్ళ బాంబేట్‌లు పంపబడినవి.

(యు.పి.ఐ.)

పందులు, ఎలుకల ఆకాశ యానం 1

సెంట్ పెయింట్ పాల్, మిన్నిసోటా, సెప్టెం 13

కాస్మిక్ కిరణాల ప్రభావాలను గూర్చి పరిశోధించే నిమిత్తం నిన్న సెంట్ పెయింట్ పాల్ విమానాశ్రయంనుండి 3 గినియా పందులు, 41 ఎలుకలు, పిల్లిమెదడులోని కొంత భాగము ఒక రాకెట్‌లో అంచి ఆకాశంలోకి విడువబడ్డాయి.

రాకెట్ 37 వేల మైళ్ల ఎత్తు వెళ్ళిన తర్వాత బాణిని క్షేమంగా క్రిందికి దింపివేస్తారు.

పాక్-అఫ్గాన్ వివాద పరిష్కారం

కాబూల్‌లోపాక్ రాయబార కార్యాలయంపై ఎగురవేత

కరాచి, సెప్టెం 13

కాబూల్ లోని పాకిస్థాన్ రాయబార కార్యాలయంపై పాకిస్థాన్ పతాకాన్ని అఫ్గనిస్థాన్ విదేశాంగ మంత్రి సర్దార్ నైమ్ ఖాన్ ఎగురవేశారు. వీరు పాకిస్థాన్, అఫ్గనిస్థాన్ రాజ్యాలు రెండూ ఒకదానిపైకక్షతో విద్వేష ప్రచారం చేయడాన్ని మానుకొన నిశ్చయించినవని ప్రకటించారు.

పతాకం పాక్ రాయబార కార్యాలయంపై యెగురవేయబడిన తరువాత సర్దార్ నైమ్‌ఖాన్ మరియు కాబూల్‌లోని పాకిస్థాన్ రాయబారి కల్నల్ షా కరచాలనంచేశారు.

పాకిస్థాన్ కమ్యూనికేషన్స్‌మంత్రి డా॥ ఖాన్ సాహెబ్ పేషావరులో మాట్లాడుతూ పాక్ అఫ్గనిస్థాన్‌వివాదం పరిష్కారం కావడం చాలా మన్నికలే ప్రభుత్వం సాధించిన తొలివిజయమని వ్యాఖ్యానించారు. కరాచీలోని ఈజిప్టు రాయబారి సంప్రదింపుల ద్వారా రెండు రాజ్యాల తగవులూ పరిష్కరించుకోడం ఆహ్వానించదగిన చర్య అని అన్నారు.

న్యూయార్క్, సెప్టెం 13

అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకు వివరించే ఒక ఫిల్మును నిజరూప స్క్రీన్‌లో నిర్మించడానికి నిజరూప ఇంటర్నేషనల్ అన్యక్షులు హుక్కు రిలీస్ నిర్ణయించారు. అమెరికా అణుశక్తి కమిషన్ సహాయంతో ఈ ఫిల్ము నిర్మించబడి 1956 లో విడుదలకు సిద్ధమవుతుందని రిలీస్ అన్నారు. ప్రపంచమంతటా ఉపయోగించబడడానికిగాను యిది యూరోపు సైతం తూడ కూడా యివ్వబడుతుందని ఆయన అన్నారు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:-

ఇండియాపండి మామిడిపండ్ల ఎగుమతి

ఉక్కుకర్మాగారాలకై కావలసిన టెక్నికల్ స్టాఫ్‌కు శిక్షణ

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 13

భారత ప్రభుత్వం వేలాదిగా 10 వేలమందికి శిక్షణ యివ్వాలని కాంక్షగా పంపుకున్నదని కేంద్ర వ్యవసాయ మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ నేడు రాజ్యసభలో తెలిపారు. ఇందు 7539 మందికి శిక్షణ యివ్వడం అయినది. మిగతా శిక్షణ యివ్వడం జరుగుతున్నది.

బ్రిటన్‌కు, ఇతర విదేశాలకు గడచిన ఎనిమిదేళ్లలో 35 వేలమంది మామిడిపండ్లు విమానాలద్వారా పంపబడినవని, ఇది సాధారణ శిక్షణలేకనూ ఇవ్వగలదని నేడు లోకసభలో ఒకప్రశ్నకు టి.టి.కృష్ణమాచారిగారు సమాధానమిచ్చారు. ఈ కేంద్ర సంస్థ ప్రభుత్వం క్రొత్తగా కట్టబోయే తయారీ ఫ్యాక్టరీలకు అవసరాలు తీర్చడానికి మాత్రమేకాక దేశంలోని ఇతర కర్మాగారాల అవసరాలు తీర్చుటకు కూడా దోహదమివ్వగలదని వివరించారు. ప్రభుత్వం నెలకొల్పబడుతున్న కర్మాగారాలకై ఈమధ్యకాలంలో ఉద్యోగులు కావాలి.

(1) 120 మంది అనుభవంగల ఇంజనీర్లు. వీరికి ఉన్నతస్థాయిలో పనులు అప్పగించబడగలవు. (2) 12 వందల క్వాలిఫైడ్ ఇంజనీర్లు, (3) 10 వేల నిర్మాణం పనివారు, (4) 7 వేల అర్హతగలవారు కాన్పులు.

ఇండో సోవియట్ ఒప్పందాన్ని అనుసరించి విస్తరణకే భిలాయిలో ఫ్యాక్టరీకై భారతీయులకు శిక్షణ ఇవ్వడం ఒక స్కీమును రూపొందించడమైనది. ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వ అభ్యర్థన రష్యాకు పంపబడినది.

ఉక్రైన్ మంత్రి టి.టి.కృష్ణమాచారి 1953-54 లో హిందుస్థాన్ స్టీల్ యాక్షన్ రు. 7.25 లక్షల నష్టం కలిగినదని 1953 ఏప్రిల్‌లో తొలగించబడిన కార్మికులకై రు. 1.31 లక్షల నష్టపరిహారంగా ఇవ్వబడినదని తెలిపారు.

(యు.పి.ఐ.)

పావురాల ద్వారా వార్తలు

కొల్హాపూర్, సెప్టెం 13

గోవాలోనుండి ఎక్కడికో తెలియని ప్రదేశానికి ఒక వార్తను మోసుకొనివస్తున్న ఒక పావురమును జన సమూహం క్రిందికి దించివేసింది.

పోర్చుగీసు భాషలో వ్రాయబడిన లేఖ దాని కాళ్లకి కట్టబడివుంది. మిర్జి గ్రామంలో ఈ పావురాన్ని క్రిందికి దించారు.

గోవాలో పోర్చుగీసువతా కాలపంపిణీ

ప్రతివారూ ఎగురవేయాలని కట్టడి

బొంబాయి, సెప్టెం 13

ప్రతిఇండిపెండెంట్ పోర్చుగీసుజాతీయ పతాకం ఎగురవలసినదేనని కట్టడి చేస్తూ గోవాలోపోర్చుగీసు అధికారులు పోర్చుగీసు ప్రజలందరు ప్రతి ఇండిపెండెంట్ పతాకాలను ప్రతి ఆదివారాన్ని గౌరవించవలసిన తీవ్ర చర్యలు తీసుకుంటామని ప్రజల్ని అధికారులు భయపెడుతున్నారు.

పతాకాన్ని గౌరవించని వారికి ఎగురవేయనివారికి జేలా శాసిక్షను పతాకాన్ని రహస్యంగా అంటించని వారికి పోలీసుల అరెస్టు అమానుష కష్టాలు తప్పడంలేదనికూడా తెలుస్తున్నది.

పందొమ్మిదవ శతాబ్దపు పోర్చుగీసు పతాకాలు

పశ్చిమ ప్రాంతాలనుండి పావురాలద్వారా వార్తలు

కరాచీ, సెప్టెంబర్ 12

ఇంకనూ ప్రభుత్వ అధికారులు పొరబడులేని ప్రాంతాలనుండి పరదా బాధితులనుండి సుబ్బుబాత్రిత్ని, పాత్ర రచయిత మోసుకొనివచ్చిన సమాచారం నిన్నగడ్డ నందబడింది.

అనేక పావురములు యీవిధంగా పంపబడినవి.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:-

హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ భవిష్యత్తు?

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎప్పుడు లీనంచేయబడేది తెలియదని ఆర్థిక మంత్రి

హయిద్రాబాద్, సెప్టెం 13

1955 జనవరినుండి జులైలోగా క్రితం సంవత్సరపు యిదే కాలంతో పోల్చిచూస్తే దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, ఆత్మహత్యలు హయిద్రాబాద్ రాష్ట్రంలో తక్కువగా జరిగినవని డిప్యూటీ హోంమంత్రి శ్రీనివాసరావు ఎఱ్ఱకే నేడు రాష్ట్ర అసెంబ్లీలో తెలిపారు. 1955 జనవరి నుండి జులైలోగా 344 హత్యలు జరిగినవి.

ఆగస్టు 1954 నుండి జులై 1955 వరకు ఒక్కహైదరాబాద్ జిల్లాలోనే 84 మంది కాన్‌స్టేబుల్‌లు, 8 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు తాత్కాలికంగా తొలగించబడినారని ఎఱ్ఱకేర్ తెలిపారు. అవినీతి- దమనరీతి నేరాలపై వీరు ఉద్యోగాలనుండి సస్పెండ్ చేయబడినారు-

రోడ్ ట్రాన్స్‌పోర్టు బస్సులు ఏ యేజన్సీయేతర అధికముచేయబడుతున్నాయని, ఈసంవత్సరం 40 క్రొత్త బస్సులు చేర్చబడినవనీ మునుపటిలాగేలు స్యాసింజర్ బస్సులలోకి మార్చబడినవనీ, ఇవి శ్రామికశ్రేణులలో ఉపయోగించబడుతున్నాయనీ యీ ఉపమంత్రి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

శ్రీ ఎఱ్ఱకేర్ ప్రభుత్వం వడ్డంగి తిరిపిల్లకం, వర్జీనియా, కమ్మర మొదలగు జైలు పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ చేయడానికి ఒక స్కీమును ఆమోదించినదని, సెంట్రల్ జైలులో ఈస్కీము రు. 63 వేలతో అమలుపరచబడుతున్నదని సూచించారు.

కొందరు నిరంతరం ఇబ్బందులను లేవదీస్తుండటం మూలంగా పర్భనీలోని హరిజన హాస్టలు మూసివేయబడవలసి వచ్చినదని, నల్లగొండలోమరొక ప్రభుత్వ హాస్టలు అందు తగినంతమంది ఉండే విద్యార్థుల లేకపోవడంవలన అందు చేయబడినదని సాంఘిక సేవాశాఖ మంత్రి శంకర్‌దేవ్ తెలిపారు.

ఒకసభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ వీరు 19 ప్రభుత్వహాస్టళ్ళు పైగేటుగా మేనేజ్ చేయబడుతున్నవి. 22 హాస్టళ్ళు హరిజనులకై మన రాష్ట్రములో కలవనీ శ్రీ శంకర్‌దేవ్ తెలిపారు.

1954-55లో హరిజనవిద్యార్థులకు స్కాలర్ షిప్పుల రూపములో రు. 1560 వేలు పంచబడినవనీ, హరిజనులకు వ్యవసాయానికై ఉచితంగా 261 వేల యెకరాలభూమిపంచబడిందనీ, గృహనిర్మాణానికై 2719 ఎకరాలభూమి 1952-54 లో ఇవ్వబడిందనీ, ఇదేకాలంలో వీరికి రూ. 637 వేలు పంచబడినవనీ శ్రీ శంకర్‌దేవ్ సమాధానమిచ్చారు.

1955-56 లో హయిద్రాబాద్ రాష్ట్రంలో 15 వందల గ్రామపంచాయితీలు నిర్మించబడగలవు.

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాలరావు ఎఱ్ఱకే 2 మంచినీరు పథకాలు, 8 గ్రామాల గ్రామాలు ఉన్నాయని రాష్ట్రంలో 13 వందలన్నాయని వీనిలో 681 గ్రామాలలో పంచాయితీలు కలవని వర్తమాన సంవత్సరంలో మరికొన్ని గ్రామాలలో పంచాయితీలు యేర్పరచబడగలవని పేర్కొన్నారు.

ఆర్థిక మంత్రి వినాయకరావు విద్యాలంకార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో హయిద్రాబాద్ స్టేట్ బ్యాంక్ ఎప్పుడు విలీనమయ్యేది కాలం చెప్పలేమని అన్నారు.

శ్రీ పెద్దిరామారావు (పి.డి.ఎఫ్) వేసినప్రశ్నకు సమాధానమిస్తూ అఖిలభారత గ్రామీణపరిశ్రమల బోర్డులో కాన్న స్టేట్ బ్యాంక్‌లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లీనంచేయాలని నిర్ణయం చేయడం జరిగినదని, అట్టి బ్యాంకులలో హైదరాబాద్ బ్యాంకు కూడా కలదని అన్నారు.

హయిద్రాబాద్ స్టేట్ బ్యాంకుకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చినయిదు యిబ్బందుల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో కలుపబడినట్లయితే తిరిగి చెల్లింపబడగలదా అనిగా ప్రస్తుతం తెలియకుండా యేమీ చెప్పజాలమని వీరలేరు యీ బ్యాంకు లీనీకరణకై సంప్రదింపుల జాగ్రత్తపడ్డ యినట్లైతే ఈ సమస్య గడ్డగానదని అర్థిక మంత్రి

పాలకుర్తి ప్రశ్నోత్తరాలు:-

హైదరాబాద్ కార్పొరేషన్ బిల్లుపై చర్చ

197 నుండి 201 క్లాజుల ఆమోదం

హైద్రాబాద్, సెప్టెంబర్ 13

హైద్రాబాద్ కార్పొరేషన్ బిల్లులోని 197వ క్లాజుచర్చించుటలోనే నేడు రాష్ట్ర శాసనసభ ఎక్కువ కాలాన్ని వినియోగించినది. శాసనసభ ఈరోజు మొత్తం ఐదు క్లాజుల ఆమోదించినది.

కార్పొరేషన్ బిల్లులోని 197 క్లాజు పన్నులకు సంబంధించినది. సభ 202వ క్లాజును చర్చిస్తుండగా అసెంబ్లీ సమావేశం రేపు పగలు 2-30 గంటలకు వాయిదా వేయబడినది.

197వ క్లాజు కార్పొరేషన్ భూములు, బిల్డింగులు, ఇండ్లు, పశువులు, పడవలు, వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలు, వార్తా పత్రికలలోతప్ప ఇతర అడ్వర్టయిజ్‌మెంట్లు, స్థిరాస్తులు, స్థిరాస్తుల మార్పిడి పెంపకాలను బాటిపై ఆక్షేపణ పన్నును వేయవచ్చునని నిర్దేశపన్నును, పశువులబండ్లపై టోల్‌టాక్సును వేయవచ్చునని తెలుపుతున్నది.

శ్రీ. అనంతరెడ్డి (పి-డి-ఎఫ్) దీనికి సవరణను ప్రతిపాదించారు. ప్రతిపక్ష సభ్యులు పారిశ్రామిక సంస్థలకు లాభాలపై పన్నుల వేయరాదని కోరారు.

బిల్లు ప్రతిపాదకులు గోపాల్‌రావు ఎఱ్ఱకే సవరణలను తిరస్కరిస్తూ ఆక్షేపణ పన్నును కార్పొరేషన్‌కు వదలగూడదని పొంబాయి ఇతర ప్రాంతాలలో రెవెన్యూలో ఆక్షేపణ ఆదాయమే సగంకన్నా అధికమున్నదని పారిశ్రామిక సంస్థలపై పన్నులు కాలాలమీద పన్నువేయబడి రాజ్యాంగాన్ని అనుసరించి కార్పొరేషన్‌కు అధికారం లేదని అన్నారు.

సవరణలు వీగిపోగా బిల్లు ఆమోదింపబడినది. నేడు ఆమోదింపబడిన ఇతర క్లాజులు, పన్నులు వేయబడు సంబంధంగా నోటీసులు ఇచ్చుట. నీటి పన్ను పన్నైరా. 202 క్లాజు జనరల్ బాడీకు సంబంధించినది. న్యూడ్ హాసెన్ స్వతంత్ర దీనికి ఒక సవరణను ప్రతిపాదించాడు, దీనిని ఇంకొక ప్రతిపక్ష సభ్యుడు మహ్మద్ మొహియొద్దీన్ వ్యతిరేకించారు.

(ఎ-ఎన్-ఎన్, యు-పి-ఐ)

చేనేత పరిశ్రమకు

ముందు ఉజ్జ్వల భవిష్యత్తు కలదని వై. విరూపాక్షప్ప

హైదరాబాద్, సెప్టెం 13

వచ్చే మూడు సంవత్సరాలలోగా హైదరాబాద్ రాష్ట్రంలోని చేనేత పనివారుల సహకార ఉద్యమంలోనికి తీసుకొనిరా ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని వాణిజ్య పరిశ్రమల డిప్యూటీ మంత్రి వై. విరూపాక్షప్ప తెలిపారు నేడు.

కోఆపరేటివ్ సిస్టం క్రింద రాష్ట్రంలోని 80 శాతము చేనేత పనివారలు సంఘటితమై ఉన్నారని తీరన్నారు. గత సాయుధపోరాటం సమ్మెలు చేనేత సహకార సంఘానికి ప్రోత్సాహం కలిగించడం ఈ అనుమతి చేనేత పరిశ్రమకు ఉజ్జ్వల భవిష్యత్తు కలదని ప్రభుత్వం విశ్వాసం కలిగి క్రింద కల్పిస్తున్న సౌకర్యాల చేనేతవారు వినియోగించుకొనాలని సూచించారు: "ఇటీవలగా చేనేతవస్త్ర ఉత్పత్తి నాణ్యతలో పెరిగినది, ఎక్కువమందికి పనినిచూపిస్తున్నది. మారుతున్న ప్రజల అభిరుచులు నేతపని వారలు గ్రహించాలి, ఆకర్షణీయమైన డిజైన్లలోకాలనిపోని రంగులలో వస్త్రాల ఉత్పత్తి చేయాలి. ప్రభుత్వం చేనేత ఉత్పత్తుల అమ్మకాన్ని ప్రోత్సహించుటకుయి నూరు విక్రయశాలలు తెరచినది. అంతర్ రాష్ట్రీయ విక్రయశాలలు కూడా ఢిల్లీ, బొంబాయిలలో ఏర్పరచే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నది." అని పేర్కొన్నారు వీరు. (యు-పి-ఐ)

నర్మద వరదలు

ఒక వంతెన మునుక

నాగపూర్, సెప్టెం 13

జబల్పూరులో 8 మైళ్ళ దూరాన నర్మదా నదిమీదగల తిల్వారా ఘాట్ మోటారువంతెన నిన్న తీవ్రవర్షాల వల్ల మునిగిపోయింది. జబల్పూరు, నాగపూరులమధ్య రాకపోకలు బంధమయ్యాయి. గత 24 గంటల్లో జబల్పూరులో అనూహ్యమైన వర్షం పడింది, 49 అంగుళాల వర్షం ఇప్పటివరకు పడింది.

నర్మదా నది నీటిమట్టం పెరుగుతున్నది; నిన్నటికే అది ప్రమాదస్థాయిని మించింది. [యు-పి-ఐ]

కార్మికుల శ్రమదానం

సికింద్రాబాద్, సెప్టెం 12

సికింద్రాబాద్ స్టేట్ ట్రాన్స్‌పోర్టు వారలు రాజీనామాలు ఎ-జి. సమ్మెపూర్తి జరుగుటకు ప్రయత్నాలు చేయడానికి నిర్ణయించుకున్నారు. కార్యాలయ ఉద్యోగులు అందరు యిరు సెక్షన్లలోనూ కార్మికులు యిద్దరుచొప్పున పనిచేస్తారు.

వీరిలో అన్నిశాఖలకు సంబంధించిన కార్మికులూ కలవారుగా ఉన్నారని కార్మికులూ కలవారుగా ఉన్నారని సెక్రటరీ ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజర్ శ్రీ నిరుపాయి తెలిపినట్లు అన్నారు.

(యు-పి-ఐ)

పాలకుర్తి ప్రశ్నోత్తరాలు:-

హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ భవిష్యత్తు?

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎప్పుడు లీనంచేయబడేది తెలియదని ఆర్థిక మంత్రి

హయిద్రాబాద్, సెప్టెం 13

1955 జనవరినుండి జులైలోగా క్రితం సంవత్సరపు యిదే కాలంతో పోల్చిచూస్తే దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, ఆత్మహత్యలు హయిద్రాబాద్ రాష్ట్రంలో తక్కువగా జరిగినవని డిప్యూటీ హోంమంత్రి శ్రీనివాసరావు ఎఱ్ఱకే నేడు రాష్ట్ర అసెంబ్లీలో తెలిపారు. 1955 జనవరి నుండి జులైలోగా 344 హత్యలు జరిగినవి.

ఆగస్టు 1954 నుండి జులై 1955 వరకు ఒక్కహైదరాబాద్ జిల్లాలోనే 84 మంది కాన్‌స్టేబుల్‌లు, 8 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు తాత్కాలికంగా తొలగించబడినారని ఎఱ్ఱకేర్ తెలిపారు. అవినీతి- దమనరీతి నేరాలపై వీరు ఉద్యోగాలనుండి సస్పెండ్ చేయబడినారు-

రోడ్ ట్రాన్స్‌పోర్టు బస్సులు ఏ యేజన్సీయేతర అధికముచేయబడుతున్నాయని, ఈసంవత్సరం 40 క్రొత్త బస్సులు చేర్చబడినవనీ మునుపటిలాగేలు స్యాసింజర్ బస్సులలోకి మార్చబడినవనీ, ఇవి శ్రామికశ్రేణులలో ఉపయోగించబడుతున్నాయనీ యీ ఉపమంత్రి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

శ్రీ ఎఱ్ఱకేర్ ప్రభుత్వం వడ్రంగి తిరిపిల్లకం, వర్జీనియా, కమ్మర మొదలగు జైలు పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ చేయడానికి ఒక స్కీమును ఆమోదించినదని, సెంట్రల్ జైలులో ఈస్కీము రు. 63 వేలతో అమలుపరచబడుతున్నదని సూచించారు.

కొందరు నిరంతరం ఇబ్బందులను లేవదీస్తుండటం మూలంగా పర్భనీలోని హరిజన హాస్టలు మూసివేయబడవలసి వచ్చినదని, నల్లగొండలోమరొక ప్రభుత్వ హాస్టలు అందు తగినంతమంది ఉండే విద్యార్థుల లేకపోవడంవలన అందు చేయబడినదని సాంఘిక సేవాశాఖ మంత్రి శంకర్‌దేవ్ తెలిపారు.

ఒకసభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ వీరు 19 ప్రభుత్వహాస్టళ్ళు పైగేటుగా మేనేజ్ చేయబడుతున్నవి. 22 హాస్టళ్ళు హరిజనులకై మన రాష్ట్రములో కలవనీ శ్రీ శంకర్‌దేవ్ తెలిపారు.

1954-55లో హరిజనవిద్యార్థులకు స్కాలర్ షిప్పుల రూపములో రు. 1560 వేలు పంచబడినవనీ, హరిజనులకు వ్యవసాయానికై ఉచితంగా 261 వేల యెకరాలభూమిపంచబడిందనీ, గృహనిర్మాణానికై 2719 ఎకరాలభూమి 1952-54 లో ఇవ్వబడిందనీ, ఇదేకాలంలో వీరికి రూ. 637 వేలు పంచబడినవనీ శ్రీ శంకర్‌దేవ్ సమాధానమిచ్చారు.

1955-56 లో హయిద్రాబాద్ రాష్ట్రంలో 15 వందల గ్రామపంచాయితీలు నిర్మించబడగలవు.

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాలరావు ఎఱ్ఱకే 2 మంచినీరు పథకాలు, 8 గ్రామాల గ్రామాలు ఉన్నాయని రాష్ట్రంలో 13 వందలన్నాయని వీనిలో 681 గ్రామాలలో పంచాయితీలు కలవని వర్తమాన సంవత్సరంలో మరికొన్ని గ్రామాలలో పంచాయితీలు యేర్పరచబడగలవని పేర్కొన్నారు.

ఆర్థిక మంత్రి వినాయకరావు విద్యాలంకార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో హయిద్రాబాద్ స్టేట్ బ్యాంక్ ఎప్పుడు విలీనమయ్యేది కాలం చెప్పలేమని అన్నారు.

శ్రీ పెద్దిరామారావు (పి.డి.ఎఫ్) వేసినప్రశ్నకు సమాధానమిస్తూ అఖిలభారత గ్రామీణపరిశ్రమల బోర్డులో కాన్న స్టేట్ బ్యాంక్‌లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లీనంచేయాలని నిర్ణయం చేయడం జరిగినదని, అట్టి బ్యాంకులలో హైదరాబాద్ బ్యాంకు కూడా కలదని అన్నారు.

హయిద్రాబాద్ స్టేట్ బ్యాంకుకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చినయిదు యిబ్బందుల స్టేట్ బ్యాంక్ ఇండియా బ్యాంకులో కలుపబడినట్లయితే తిరిగి చెల్లింపబడగలదా అనిగా ప్రస్తుతం తెలియకుండా యేమీ చెప్పజాలమని వీరలేరు యీ బ్యాంకు లీనీకరణకై సంప్రదింపుల జాగ్రత్తపడ్డ యినట్లైతే ఈ సమస్య గడ్డగానదని అర్థిక మంత్రి

కాశ్మీర్‌లో శ్రీ ఢేబర్ పర్యటన

శ్రీనగర్‌లో ఘనస్వాగతం

శ్రీనగర్, సెప్టెం 13

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు.ఎన్. ఢేబర్ నిన్నయిక్కడికి వచ్చినప్పుడు బ్రహ్మాండమైన స్వాగత మివ్వబడింది. అధ్యక్షహోదాలో శ్రీఢేబర్ శ్రీనగర్ రావడం ఇదే ప్రథమం. ఆయన కాశ్మీరులో వారం రోజులు పర్యటిస్తారు.

శ్రీ ఢేబర్‌తో పాటు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీఉన్నారాయణ కూడా శ్రీనగర్ చేరారు. విమానాశ్రయంలో జాతీయ మహాసభాధ్యక్షులు బక్షీ గులాం మహ్మద్, మహాసభ కార్యవర్గసభ్యులు, రాష్ట్ర అసెంబ్లీసభ్యులు, కాన్ఫరెన్స్ జనరల్ కౌన్సిల్ సభ్యులు వారిని ఆహ్వానించారు.

జాతీయ మహాసభ వలంటీర్ దళం కాంగ్రెస్ అధ్యక్షునికి గౌరవవందనం సమర్పించింది. పిమ్మట శ్రీ ఢేబర్ నగరంలోని సర్క్యూట్ హౌస్ కు వెళ్ళారు.

శ్రీఉన్నారాయణ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ బక్షీ ఆహ్వానంపై ఢేబర్ శ్రీనగర్ వచ్చినట్లు తెలిపారు. జాతీయ మహాసభ, కాంగ్రెస్‌ల లీపికరణ వార్తలు నిరాధారమైనవంటూ ఆయన శ్రీ ఢేబర్ కశ్మీర్ పర్యటనలో అందరినీ కలిసి కాశ్మీర్ అభ్యుదయ కృషిని పరిశీలిస్తారనీ బహిరంగసభలో కూడా ప్రసంగిస్తారని కూడా తెలిపారు. [యు. పి. ఐ]

ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఏర్పాటు

ప్లానింగ్ కమీషన్‌తో రాష్ట్ర కాంగ్రెస్ ఎం. పిల చర్చల తలంపు

హయిద్రాబాద్, సెప్టెం 13

పార్లమెంటులోని హయిద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ పార్టీ కమిటీ న్యూఢిల్లీలో 8వ తేదీన సమావేశమై ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ స్థాపన సమస్యను గూర్చి నేరుగా ప్లానింగ్ కమీషన్‌తోనే చర్చించడానికి నిశ్చయించినట్లు తెలిసింది.

హయిద్రాబాద్‌లో చేతులుమారిన కొన్ని పరిశ్రమలయందు స్థానికులకు అవకాశాలు ఇవ్వకుండా అయిజీ వారిని తెచ్చి నింపుతూ వివాదంగా పెట్టుకొని పని చేస్తున్న ఫిర్యాదులు కూడా యీ ఎం-పిల కమిటీ చర్చించింది. ఈకమిటీ యిందుపై తమ అభిప్రాయాలనివ్వలేదుగాని ఆయా వర్గాలకు తగిని పరిష్కారానికి ప్రయత్నించగలదు.

ప్రభుత్వానికి కార్మికులకు మధ్య సహకారం

సోషలిస్టు వ్యవస్థ సమాజ స్థాపనకు అవసరమని శ్రీ గిరి

కలకత్తా, సెప్టెం 13

మాజీ కార్మికమంత్రి శ్రీవి.వి. గిరి గారు నిన్న యిక్కడ ఈస్టరన్ రైల్వేమన్స్ యూనియన్ ద్వితీయ వార్షిక సర్వసభ్య సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ పోటీపడే వ్యవస్థ సమాజం సాధించడ జడవలేనంటే ప్రభుత్వానికి కార్మికులకుమధ్య పరస్పరసహకారం, ఒకరినొకరు అర్థం చేసుకోవడం అవసరమని ఉద్ఘాటించారు.

దీనిని సాధించడానికిగాను ప్రభుత్వం, కార్మికులుకూడ సరుతరమైన బాధ్యతల్ని నిర్వహించాలన్నారు.

ప్రభుత్వం కార్మికుల హక్కులను గుర్తించవలసి ఉంది. కార్మికులు తమలోని విభేదాలను వర్జించి పోటీసంఘాలను రద్దుపరచుకొని తమ హక్కుల కొరకు పోరాడాలి.

ఒకేసారి కాశ్మీరుకి ఒకేయూనియన్-భారతదేశమంతటికీ ఒకేరైల్వే ఫెడరేషన్ వుండాలని శ్రీగిరిఅన్నారు.

ఈ ప్రారంభోత్సవానికి 379 సరుపత్రినిధులు హాజరయినారు. యీ మూడురోజుల సమావేశం నూతన పరిపాలక కమీషన్, సర్వర శ్రీ బ్యూనల్ నిర్మాణంపై రైల్వే మంత్రాంగంపై పితిపితెచ్చి కార్యవర్గసభ్యుల్ని ఎన్నుకొంటుంది.

సమగ్ర సం॥ అధిక మాసపు బహుళ పక్ష తదియ తి॥ 1-50 ఆశ్లే) ఉ. 8-32 రా. వ. 8-9 మొ; 9-42 వరకు. దినం 30-28 సూ. ఉ. 5-50, సూ. అ. 6-2 మాసశివరాత్రి తిథి(13+14) వ్యయం

ధర్మచక్ర ప్రవర్తన

భూదాన తత్వమును నేను రష్యానుంచి తేలేదు, చైనానుంచి తేలేదు. ఇది ఈ ఆర్యభూమిలో నుంచి ఉద్భవించిన తత్వమే. ఇది ఒక ధర్మతత్వము, అందుకనే నేను దీనికి ధర్మచక్ర ప్రవర్తన అని నామకరణం చేసితిని.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబరి 14 బుధవారము

ప్రభుత్వం: పి.సి.సి.

కాంగ్రెసు ప్రభుత్వాలు మరియు ప్రదేశ్ కాంగ్రెసు కమెటీల మధ్య ఉండవలసిన సామరస్యాన్ని గురించి యీ మధ్య ఢిల్లీలో జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశములో కొన్ని ముఖ్యమైన సూచనలు గావించబడినవి. హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావుగారు దాని వివరాలను వెలువరించియున్నారు. కాంగ్రెస్ వ్యవస్థకు అటు ప్రభుత్వము, ఇటు ప్రదేశ్ కాంగ్రెస్ కమెటీ రెండూ సమాన ప్రాతినిధ్యం గల అంగములు. సూక్ష్మంగా విచారిస్తే యీ రెంటిలో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకే అధిక ప్రాముఖ్యంవుంది. కాని హైద్రాబాద్ స్టేటులో దురదృష్ట వశాత్తు యీ రెంటి మధ్య సన్నిహిత సంబంధాలు లేవు. మైసూరు మరికొన్ని యితర స్టేట్లలోకూడ యిట్టి పరిస్థితియే యున్నది.

అందుచే యీ రెంటి మధ్య సామరస్యాన్ని కుదిర్చే సిఫారసులు చేయుటకై ఏ.ఐ.సి.సి. ఒక ఉపసంఘాన్ని యేర్పాటు చేసియుండెను. ఆ ఉపసంఘం గావించిన సిఫారసులను ఆచరణలో బెట్టినయెడల పరిస్థితులు కొంతవరకైనా చక్కబడే అవకాశ మున్నది. కాని ప్రదేశ్ కాంగ్రెస్ జాబులకే జవాబు లివ్వక మంత్రివరేణ్యులు మౌనముద్ర వహించినచో యిబ్బంది దూరంకాజాలదు. అప్పుడప్పుడు మంత్రివర్గం మరియు పి. సి. సి. కార్యవర్గం కలసి సమష్టి సమావేశాలు జరుపుతూ ఒకరి సమస్యలను మరొకరు గ్రహించుటకు ప్రయత్నించుట అవసరం. ఇట్టి సమావేశాల నేర్పరచుటకై పి.సి.సి. అధ్యక్షులు గావిస్తూవచ్చిన ప్రయత్నాలు యివ్వు డైనా ఫలిస్తాయని ఆశిస్తున్నాము.

మంత్రివర్గం తయారుచేసిన బిల్లులపై పి. సి. సి. అభిప్రాయాన్ని గైకొనుట మేలని సూచింపబడింది. అన్ని బిల్లులపై అభిప్రాయాన్ని గైకొనుట సాధ్యం కాకపోవచ్చును. కాని భూసంస్కరణలు మున్నగు ప్రధాన సమస్యలపై పి. సి. సి. అభిప్రాయాలను గైకొని వానిని పాటించుట అవసరం.

ఈ సందర్భంలో ఢిల్లీ ఆదేశాలెంతవరకు పాటించబడునో చూడవలసి యున్నది.

స్థానిక సంస్థల మహాసభ

ఈ నెల 17, 18 తేదీలలో

హైద్రాబాద్ స్టేటు స్థానిక సంస్థల ద్వితీయ మహాసభ జరుగనున్నది. గత సంవత్సరమీ బాధ్యతను హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహించియుండెను, ఈ సంవత్సరం సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషనువారు నిర్వహించనున్నారు. హైద్రాబాద్ స్టేటులో స్థానిక సంస్థలతోపాటు వాని అధికారాలు కూడ దినదినం పెరుగుతున్నవి. ప్రస్తుతం శాసనసభ ముందున్న హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లబిల్లు ఆమోదింపబడుటతో కార్పొరేషన్లకు విస్తృతాధికారాలు సంక్రమించగలవు. ఈ సంవత్సరాంతంలో జిల్లాబోర్డులు మొన్నుకోబడగలవని వింటున్నాము. ప్రస్తుతపు నామినేటెడు బోర్డులకన్న వానికి యెక్కువ అధికారాలుండగలవు. సిటీ మున్సిపాలిటీలు, టౌన్ మున్సిపాలిటీలు గ్రామపంచాయితీలు పనిచేస్తూనే యున్నను వానిలో కొన్ని మార్పులు రావలసి యున్నది.

స్థానికసంస్థల మహాసభలో యీ సంస్థలన్నియు తమ తమ సమస్యలను చర్చించుకొని, అనుభవాలను వివరించుకొని కార్యనిర్వహణకు బూనుకోవచ్చును. ఈ మహాసభ నియమావళి అంగీకరించి ఒక స్థాయిసంఘాన్ని యెన్నుకోవలసి యున్నది, దానికి కాలహరణం కావచ్చును. కావున యిప్పుడే కార్యనిర్వహణకై ఒక వర్గాన్ని యెన్నుకొనుట మేలు. స్థానిక సంస్థల ప్రతినిధులేగాక సామాన్య ప్రజానీకంకూడ యీ సభలలో పాల్గొని వానిని జయప్రదమొనరించగలరని విశ్వసిస్తున్నాము.

జనరల్ శ్రీనాగేశ్

అమెరికా మిలటరీ దళాల పరిశీలన

సూపార్క్-న్యూజెర్సీ, సెప్టెం 13

భారత సర్వసేనాని జనరల్ శ్రీ నాగేశ్ తన రెండువారాల అమెరికా పర్యటనలోనూ అమెరికా మిలటరీ సంస్థలు, రక్షణదళాలు, అమెరికామిలటరీ ఎకాడమీలను పరిశీలించారు.

ఆయన దక్షిణ మిలటరీ దళాలను పరిశీలించి త్వరలో వాషింగ్టన్‌కు తిరిగి వస్తారు. తర్వాత పేరిస్‌కు బయలుదేరి వెడుతారు.

జనరల్ శ్రీనాగేశ్ మరియు ఆయన బృందం శేంబరుక్కర్ అలబామా, ఫోర్డ్‌బెన్నింగ్, జార్జియాలలో ఒక వారము రోజులపాటు పర్యటించారు

ఫోర్డ్‌బెన్నింగ్ పర్యటనలో జనరల్ శ్రీనాగేశ్‌కు మిలటరీ గౌరవాలతో ఘనస్వాగత మివ్వబడింది- ఇక్కడ ఇన్‌ఫంట్రీస్కూలుకు, పేరచూట్ శిక్షణ తరగతులకు ప్రసిద్ధి చెందినది.

ఇండియాకు సింగపూర్ సుహృద్భావ ప్రతినిధివర్గం

నవంబర్ మాసారంభంలో పంపించబడునని ముఖ్యమంత్రి డేవిడ్ మార్షల్ ప్రకటన

జకార్తా, సెప్టెం 13

సింగపూరుముఖ్యమంత్రి శ్రీడేవిడ్ మార్షల్ నిన్న ఇండోనీషియా ప్రభుత్వంతో చర్చిస్తూ ముగిందినసందర్భంలో ప్రసంగిస్తూ తనప్రభుత్వం నవంబరు మాసాంతంలో ఇండియాకు, ఇస్లాకు ఒక సుహృద్భావ ప్రతినిధివర్గాన్ని పంపిస్తుందని అన్నారు.

మలయా ఫెడరేషన్‌తో సమానంగా తన ప్రభుత్వం అవసరమైతే ఇండోనీషియాకు ఒక ఆర్థిక ప్రతినిధివర్గాన్ని పంపిస్తుందని, అట్టి ప్రతినిధివర్గాన్ని పంపించడానికి తన పరిస్థితిని కల్పించడానికిగాను అక్టోబరునెలలో ఒక వర్గాన్ని పంపించ సంకల్పించినట్లు ఆయన అన్నారు.

ఇండోనీషియా, సింగపూరుల మధ్య సహజసంబంధాలను పరిపోషించడానికి సహకరించాలనే బాంధవ్యం ఆయన తెలిబుచ్చారు.

చర్చల అనంతరం జారీచేయబడిన సంయుక్తప్రకటనలో సుమత్రానుండి సింగపూరుకు రబ్బరు ఎగుమతులపై నిషేధాన్ని తాత్కాలికంగా సడలించడానికి సింగపూరు ప్రభుత్వం అభ్యర్థనపై ఇండోనీషియాప్రభుత్వం అంగీకరించినట్లు చెల్లడించబడింది.

ఎక్స్‌ప్రెస్‌తోనహా సింగపూరు నుండి దినపత్రుల విషయమై ఎట్టివివక్షతా ఉండదని ఈ ప్రకటన పేర్కొన్నది-

ఇండోనీషియాకు ట్రేడ్‌కమీషనరు నియామకాన్ని ఇండోనీషియా ప్రభుత్వం ఆహ్వానిస్తుందని ఈప్రకటన పేర్కొన్నది.

ఇండియాకు జర్మనీ నిపుణుల రాక

అంతర్జాతీయ ప్రదర్శనం సందర్భంలో

బెర్లిన్, సెప్టెంబరు 13

న్యూఢిల్లీలోజరుగనున్న అంతర్జాతీయప్రదర్శనం సందర్భంగా ఇరువురు మూడువందలమంది జర్మన్ పారిశ్రామికవేత్తలు, ఎగుమతిదారులు, దిగుమతిదారులు, ఇంజనీర్లు, సాంకేతికనిపుణులతోనహా తమతమ వ్యాపార నిపుణులు భారతదేశానికి వస్తున్నారు.

జర్మన్ రిపబ్లికునుండి ఇండియాకు వచ్చేవారిలో ప్రముఖుడు హెర్బర్ట్ క్రమ్‌హాన్ బోహలన్ హెర్బ్రడ్ ఇరువురు ఒక వర్గం తోటలపాటు ఇండియాలో గడపగలరు- ఆయన తన సంస్థ భారతప్రభుత్వంతోకలసిద్వితీయ ఉక్కు యంత్రాగారాన్ని నిర్మిస్తున్న రూరాకేలలోకూడ పర్యటిస్తారు-

ఇండియా హాకీజట్టు తిరిగిరాక

బొంబాయి, సెప్టెం 13

న్యూజీలాండ్, ఆస్ట్రేలియా, మలయా, సింహళాలలో మూడున్నర మాసాలపాటు జయప్రదమైన పర్యటనను ముగించుకొని 16 గురు సభ్యులుగల భారత హాకీజట్టు తిరిగివచ్చింది.

మేనేజర్ ఆర్-ఎల్- మల్‌హోత్రతోకూడవెళ్ళిన ఈ జట్టు మొత్తం 37 ఆటలు ఆడింది- అందు 31 న్యూజీలాండ్‌లోనూ, నాలుగు ఆస్ట్రేలియాలో సింగపూరులో ఒకటి, కొలంబోలో ఒకటి ఆటలు ఆడారు-

విదేశాల్లో ఇండియా పొగాకు గిరాకీ

న్యూఢిల్లీ, సెప్టెం 13

చైనాకువెళ్ళిన భారతప్రతినిధివర్గం చైనాలోను మరికొన్ని దేశాల్లోను ఇండియాపొగాకువల్ల గిరాకీని కల్పించడములో కృతకృత్యమయిందనీ అనలు 2 వేలటన్నుల వర్జీనియా పొగాకును అమ్ముడానికి ఒడంబడిక జరుగుచున్నదనీ ఈవేళ లోకసభలోకూడా తెలిపినట్లు శ్రీ డి- పి కర్మార్కర్ తెలిపారు-

ఇందు మూలంగా భారత ప్రభుత్వం చైనాప్రభుత్వంతో 9 మిలియన్ పౌండ్ల పొగాకు విక్రయానికి ఒడంబడిక జరుగుచున్నట్లు కూడా ఆయన అన్నారు-

ఈజిప్టులో పలుప్రదేశాలకు భూకంపం తాకిడి

కైరోలో 35 సెకండ్లపాటు భూమికంపన, పలువురిమృతి

కైరో, సెప్టెంబర్ 12

నైలునది డెల్టాను ఆర నిముషంపాటు కలిగినభూకంపం దద్దరిల్ల చేసినది. కైరో అలగ్జాండరియా సైప్రెస్ మొదలగు చోట్ల ప్రజలు భయభ్రాంతులయి వీధులలో పరిగెత్తారు. కైరోలో 30 బిల్డింగులు కూలిపోయినవి. ఒక పాఠశాల కూలి 8 మంది విద్యార్థినులు మరణించారు.

నేడు కైరో కొన్ని నిముషాలసేపు భూకంపంవల్ల కదలిపోయినది. భూకంపతాకిడి సరిగా 6.12 నిముషాలు జి ఎమ్ టికి కలిగినది.

ఈ భూప్రకంపవల్ల 30 బిల్డింగులు కూలిపోయినవని కైరో మునిసిపాలిటీ ప్రకటిస్తున్నది. అగ్నిని నిర్వాపకదళంవారు ఈ కూలిన ఇండ్లను పెడకుతున్నారు. ఇంకా ఈ ఇండ్లలో ఎంత మంది మరణించినది వివరాలు అందలేదు. అలగ్జాండరియాలోనూడా 25 సెకండ్లసేపు భూమి కంపించినది. ఎక్కువ నష్టం ఏమీ కలుగలేదని చెప్పబడుచున్నది. నేడు ఉదయం సైప్రెస్‌లోనూడా భూమి దద్దరిల్లినది. ఇది ఇక్కడ కొన్ని సెకండ్లపాటేఉన్నది- రెండు సంవత్సరాలక్రితం సైప్రెస్ జిల్లా పెద్ద భూకంపానికి లోనయి 343 మంది మరణించారు.

కైరో ముప్పది అయిదు నిముషాల సేపు భూకంపం కలుగడంవల్ల ఒక స్కూలు బిల్డింగుకూలి అందు ఎనిమిది మంది విద్యార్థినులు మరణించారు. ఈ భూకంపం నైలునది డెల్టా అంతటా కలిగినదని చెప్పబడుచున్నది. ఈజిప్టులో పెక్కు సంవత్సరాలనుండి ఇంతటి భూకంపం కలుగలేదు. 15 ఇండ్లు కైరోలో కూలిపోయినవి. ఇంకొక 15 నివాస అనర్హమైనవి. ప్రజలుభయకంపితులయి ఆటూ ఇటూ పరుగెత్తారు. ఇండ్ల కిడికీల గాజు తలుపులు పగిలినవి. ఈజిప్టులో భూకంపాలు అరుదు. తరతర చారిత్రక చిహ్నాల ధ్వంసం చేయడంవల్ల ఇట్టి అనర్థాలు జరుగుతున్నాయని భావించేవారు ఈజిప్టులో ఉన్నారు. (యు-పి-ఐ.)

వర్గపోరాట ప్రాతిపదికలేని ట్రేడ్ యూనియనిజం

శ్రీ డి. బి. తేంగ్డి వివరణ

బొంబాయి, సెప్టెం 13

రాజకీయ ప్రయోజనాలకై కార్మికుల శ్రేయస్సును వినియోగించుకోడం కూడదని అది కార్మికులకు గాని రాజకీయ పక్షాలకుగాని ఉండదనీ భారతీయ జుడ్డూరసంఘ కార్యదర్శి శ్రీ డి.బి తేంగ్డి ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

భారతీయ జుడ్డూరసంఘ వివిధ జాతీయకార్యాలను గురించి వివరించేందుకు శ్రీ తేంగ్డి పర్యటన చేస్తున్నారు.

సాధారణంగా ట్రేడ్‌యూనియన్లు వర్గపోరాటంమీద ఆధారపడి పనిచేస్తున్నాయనీ, ఇది సరైన పద్ధతికాదనీ అందువల్ల వర్గపోరాటప్రాతిపదికలేని ట్రేడ్ యూనియన్‌కై తమ సంఘం పనిచేస్తుందనీ శ్రీతేంగ్డి చెప్పారు.

రేషనలైజేషన్‌వల్ల నిరుద్యోగ సమస్య తెరుగుతుందనీ, కటీర పరిశ్రమలు దెబ్బతింటాయనీకూడా ఆయన అభిప్రాయపడ్డారు.

భారతీయ జుడ్డూర్ సంఘానికి అనుబంధించి 55 వేల కార్మికులగల 73 ట్రేడ్ యూనియన్లు ఉన్నాయి. 17 పరిశ్రమలకు ఇది ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈసంఘ మహాజనసభ వచ్చే యేడు కాన్పూరులో జరుగుతుంది. (యు- పి- ఐ)

జైన దేవాలయాలలో హరిజనప్రవేశం

ఇందోర్, సెప్టెం 13

మధ్యభారత్ ఆరోగ్య గిరిజన సంక్షేమ శాఖలమంత్రి డా॥ ప్రేమ్‌సింగ్ రాజోడ్ నాయకత్వాన వందమందికి పైగా హరిజనులు గత రాత్రి శ్వేతాంబర జైన దేవాలయ ప్రవేశం జరిపారు. శ్వేతాంబర జైనసమాజం ఇటీవల ఒక సమావేశంలో శ్వేతాంబర జైనదేవాలయాలను జైనేతరులకు హరిజనులకు కూడా ప్రవేశార్హంగా ఉంచవానికి నిర్ణయించింది.

ఢిల్లీలో హోటల్ నిర్మాణానికి 25 లక్షల విరాళం

భారత ప్రభుత్వంచే

న్యూఢిల్లీ, సెప్టెం 13

ఢిల్లీలో ముఖ్యంగా రాయబార కార్యాలయాలు, వాటి ఉద్యోగులు ఉండేప్రాంతంలో ఉన్నత స్థాయిని గౌరవప్రదంగా ఒకహోటల్‌ను నిర్వహించడానికిగాను ఒకపబ్లిక్ లిమిటెడ్ కంపెనీకి హోటల్ నిర్మాణానికై భారతప్రభుత్వం 25 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వనిశ్చయించినట్లు నిన్న లోకసభలో ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ తెలిపారు.

ఈ హోటల్ కోతిమూపాయల్లో అంతర్జాతీయ దర్జాగా తీసిపోకుండా నిర్మించబడగలదట.

శ్రీహరాకుద్ ప్రమాదంపై న్యాయ విచారణ

లోకసభలో శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 13

నిన్న హీరాకుద్ ప్రాజక్టువద్ద జరిగిన ఘోరప్రమాదంవిషయంలో భారత ప్రభుత్వం న్యాయవిచారణ జరిపించదలచినట్లు లోకసభలో కేంద్ర ఇరిగేషన్, ప్లానింగ్ శాఖలమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించారు.

నిన్నటి పరిమాణాన్ని గూర్చి లోకసభలో నేనాయన ప్రకటనచేస్తూ పరిమాణం చాలా తీవ్రమయినదేనని మొత్తం 104 మందిగాయపడి 13 గురు చనిపోయారనీ 78 మంది ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారనీ, అందు దారుగురికి తీవ్రగాయాలు తగిలాయనీ తెలిపారు.

ప్రమాదంపై విచారణ జరిపేందుకు హీరాకుద్ ప్రాజక్టు చీఫ్ ఇంజనీరు, ఇద్దరు సూపరింటెండింగ్ ఇంజనీర్లతో కూడిన ఒకకమిటీని యేర్పాటుచేశారు. ఇదికాక ప్రమాదం తీవ్రమైనదికాబట్టి ప్రభుత్వం వేరుగా ఒకన్యాయవిచారణ సంఘాన్ని యేర్పాటుచేస్తుందని నందా అన్నారు. (యు-పి-ఐ-)

గోదావరి వరదలు

బొక్కలవాగులో ఎదురు ప్రవాహం: పలుగ్రామాల్లో నష్టం

ఖమ్మం, సెప్టెం 13

గోదావరివరదల నీటిమట్టం మొన్న పడకతేదీన అత్యధికముగా లేచి ఎగ్లాస్‌పూర్ వరకు నీళ్ళువచ్చాయి. గోదావరి వరదలవల్ల బొక్కలవాగులో ఎదురు వరదలువచ్చి నీరంతా ఒక చెరువువలె మారి చుట్టుప్రక్కలగ్రామాలను జలమయంచేసింది.

గోదావరి వరదలవల్ల ఖమ్మం జిల్లా చుట్టు ప్రాంత గ్రామాలకు నష్టమేర్పడుతున్నట్లు తెలియవచ్చింది.

బోయినపేట, ఎగ్లాస్‌పూర్, పినపడ్డల్లోని హరిజనకర్షకులు దాదాపు 100 వరకు బొక్కలవాగు ఎదురు వరదల్లో మునిగిపోయాయి.

తాసిల్దార్ శ్రీ జి. శ్రీరాములు (ఎం. ఎల్. ఏ); రఘునాథపాలెం తాసిల్దార్ వరద ముంపుప్రాంతాలను చూసివచ్చి రక్షణ సహాయానికై ఏర్పాట్లుచేశారు. సుడిసెలకు ఒక మెట్ట ప్రాంతానికి చేర్చేందుకు అవకాశాలుకల్పించబడ్డాయి. (ఎ-ఎన్-ఎస్-)

ఏకధాటిగా 106గంటలనృత్యం

బ్యూనోస్ ఎయిర్స్, సెప్టెంబర్ 13

కార్లోస్ సంధ్రిని 106 గంటల, ఐదు నిమిషాల 10 సెకన్ల పాటు ఆగకుండా నృత్యం చేసి క్రొత్త రికార్డును స్థాపించాడు.

తన సహోదరులుగా పనిచేసిన ముగ్గురు బాలికల సహాయంతో ఆతడు ఈ విజయాన్ని సాధించాడు.

రష్యా-జర్మనీ చర్చలు

అడినోవర్‌కు బుల్గానిన్ విందు

మాస్కో, సెప్టెం 13

పశ్చిమ జర్మనీ ప్రతినిధివర్గం గౌరవార్థం నిన్న క్రెమ్లిన్‌లో జరిగినవిందు సందర్భంలో మాట్లాడుతూ సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ అంతకాలం చిగాలే మూగగలదని ఆశాభావం వెల్లడించారు. మా ఉభయదేశాల ప్రజల శాంతిధారకు మానంప్రదింపులు అత్యంత ప్రధానమైనవి అనిఆయన అన్నారు.

ఈ విందు సందర్భంలో పశ్చిమ జర్మనీ చాన్సెలర్ కోనార్డు అడినోవర్ ప్రసంగిస్తూ సోవియట్ ప్రభుత్వము నాటకమాడడం లేదనీ ప్రపంచ శాంతి లక్ష్యం తన అంతర్జాతీయ విధానాన్ని నడుపుతున్నదనీ అన్నాడు.

సోవియట్ రష్యా, జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్‌లమధ్య, రాయబార సంబంధాలు ఏర్పాటుకావాలని ఆశిస్తూ బుల్గానిన్ టోస్టు సమర్పించాడు.

అగ్రరాజ్యత్రయ రాయబారులతో

పశ్చిమ జర్మనీచాన్సెలర్ కోనార్డు అడినోవర్ అగ్రరాజ్యత్రయ రాయబారులతో నిన్న మాట్లాడుతూ పశ్చిమ జర్మనీ, సోవియట్ రష్యాలమధ్య అవ్యాజశాశ్వత సంబంధాలకై ఒడంబడిక జరిగినట్లు తెలిపారు.

రష్యాలోఉన్న జర్మన్ ఖైదీల విషయమై తూర్పు జర్మనీ, రష్యాలతో పశ్చిమజర్మనీ చర్చలు జరపడానికి అమెరికా ఆక్షేపణ చెప్పదని అమెరికా రాయబారి చార్లెస్ బోహ్లెన్ అడినోవర్‌తో అన్నాడట. పర్కింగ్ కమిటీలు, రాజకీయ ఏజంట్లు, వాణిజ్య కమిటీల విషయం ఆలోచనల్లో ఉన్నట్లుకూడా అడినోవర్ అగ్రరాజ్యత్రయ రాయబారులకు తెలిపాడు.

పుదుచ్చేరి రాష్ట్ర కౌన్సిలర్ జీతం

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 13

ప్రాంచి నిబంధనల ప్రకారం పుదుచ్చేరి రాష్ట్ర ప్రతినిధుల సభవారు ఆరుగురు సభ్యులుగల పరిపత్య కౌన్సిల్‌ను ఎన్నుకొన్నారనీ కౌన్సిలర్ జీతంనెలకు రు. 500 కాక పైగా రు. 200 ఇంటి అద్దె కారు అలవెన్సు ఉంటుందనీ లోకసభలో డిప్యూటీ విదేశాంగ మంత్రి అనిల్ కె చందా ఒకప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు.

1955-56 లో ఖర్చుకు మరియు వృద్ధికై పెన్సనిధి వినియోగానికి 23 స్కీములు ఆమోదింపబడినట్లు డిప్యూటీ ఉప్పత్తి మంత్రి నరేశ్ దండ తెలిపారు.

చిన్నరకం పరిశ్రమల అభివృద్ధికై జాతీయ చిన్నరకం పరిశ్రమల కార్పొరేషన్ ఏర్పాటు తలంపులో ఉందని మంత్రి శ్రీ కర్మార్కర్ మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

వర్క్స్ శాఖామంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ భారత ప్రభుత్వం 1952, 53, 54 సంవత్సరాల్లో విదేశాల్లోను, భారతదేశంలోను కొన్న స్టోర్స్ విలువలను ఇలా తెలిపారు. విదేశాల్లో రు. 7911, ఇండియాలో రు. 8743 [1952-53]; రు. 2893, రు. 6886 [1953-54]; రు. 8437, రు. 7768 (1954-55) ఈఅంకెలన్నీ లక్షలకు తెలుపబడినాయి.

(యు- పి- ఐ)

శిల్పులకు బొంబాయి ప్రభుత్వ ప్రోత్సాహం

బొంబాయి, సెప్టెం 13

శిల్పులు, చిత్రకారులు, చిత్రశిల్పకారులు మున్నగు వారిని ప్రోత్సహించేనిమిత్తం యికముందు బొంబాయి ప్రభుత్వం నిర్మించదలిచిన భవనాలన్నీ ఒకమాదిరి శిల్పప్రాధాన్యం గలవిగా శిల్పించేందుకు నిశ్చయించ జరిగింది. మొత్తం భవనంఖర్చులో 1న్నర శాతం శిల్పముకొరకు కేటాయించబడుతుంది.

లేఖావళి

8 నెలలైనా ఫలితం తేలలేదు?

ఆర్యా!

హయిద్రాబాద్ ప్రభుత్వ విద్యాశాఖవారు 31-1-1955 వ తేదీనాటికి అందునట్లుగా బాల-బాలికల సాహిత్యాభివృద్ధికై కథలు, నాటకములు, వ్యాసములు, పద్యములు ఇత్యాదులను రచయితలనుండి ఆహ్వానించిరి. ఈవిషయమై రూ. 200 లు బహుమానము ఇచ్చునట్లుగా కూడ ప్రకటన చేసిరి. వారుకోరిన ప్రకారం మాలో కొందరు వ్రాతప్రతులను మూడు ఎనిమిదినెలలకిందట సమర్పించిరి. ప్రభుత్వవిద్యాశాఖవారు స్వీకరించినది, లేనిది ఎవరికి బహుమానము దొరికినదో ఎదురు చూచుచున్నారుగాని ప్రభుత్వంవారు మాత్రము ఎటువంటి సమాధానము చెప్పుటలేదు. బహుమానము రావ్వడలుచూస్తున్నారా, లేదా? ఏమి కారణము ఈ వ్యాసములు, పద్యములు నుండకపోయినవని చాటలేదా? ఒక్కటి కూడ పరిమార్చుటలేదా?

12-9-55 ఇట్లు

— జయంతి వెంకటేశ్వర్లు

గోవాపై కాంగ్రెసు తీరానం

పోర్చుగీసు పత్రిక వ్యాఖ్య

బెల్గాం, సెప్టెం 13

గోవాలోనశాంతిభద్రతలను నిషేధిస్తూ ఎ- ఐ- సి- సి- చేసిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ గోవాలో పరిమాంపబడే "హెరాల్డో" అనే పోర్చుగీసు పత్రిక యీ విధంగా పేర్కొంటున్నది. "జనరల్ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కొంతకాలంక్రితం సత్యాగ్రహాన్ని జలపరిచిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పోర్చుగీసువై విజృంభించిన ప్రతిపక్షాల బలాన్ని చేకూర్చుకొంటున్నవని గమనించి యిప్పుడు దాన్ని విమర్శిస్తున్నారు."

సత్యాగ్రహోద్యమం ద్వారా పరిపక్వం నెహ్రూపై విజయాన్ని గాంధి సమన్ ఈ పత్రిక పేర్కొన్నది-

గ్రామ పరపతి సౌకర్యాలు

ప్లానింగ్ కమిషన్‌పై రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నర్ విమర్శ

బొంబాయి, సెప్టెం 13

గ్రామ ప్రాంతాల్లోని చిన్నరకం పరిశ్రమలకు, వ్యవసాయదారులకు ఆర్థిక సహాయం జరిగే ప్రధానస్థానం ఈ నాటికీకూడా పెద్ద వర్తకులవర్గమే కావున సాంఘికార్థిక రంగాలవృద్ధ్యాసహకారోద్యమంవల్ల ప్లానింగ్ కమిషన్ అభిప్రాయాలు పొరబాటులో కూడినవని గత సాయింత్రం జైహింద్ కళాశాల విద్యార్థుల సమావేశములో మాట్లాడుతూ రిజర్వుబ్యాంకుడిప్యూటీ గవర్నరు శ్రీ వెంకటప్పయ్య అన్నారు.

సహకారోద్యమం ఇప్పటివరకూ రిజర్వుబ్యాంకు, రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల అధ్వర్యాలలో నడుస్తున్నదంటూ అది విస్తృతమై ఆర్థికాభివృద్ధి పరిమితులను దాటినప్పుడే లాభకరమని శ్రీ వెంకటప్పయ్య అన్నారు.

